60th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

ఎడిషన్ వెల 50 పైసలు శుక్రవారం 21-11-1980

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-1
ఫోన్ : 3017 రెసి: 2027
అన్నిరకముల ఇనుపసామానులు,
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాక్షసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

VIMAL
అథరైజ్‌డ్ షోరూం
రావువీధి,
నెల్లూరు.
ఫోన్ : 2420

# జనార్ధనరెడ్డికి మంత్రిత్వం ఖాయమా?



## ముఖ్యమంత్రి మెత్తబడ్డాడు: అమ్మ ఆక్షేపణ లేకుంటే ఆయన మంత్రి అయిపోయినట్లే!

జనార్ధనరెడ్డి మంత్రి కావడం ఖాయమైనట్లే!

హైదరాబాదులో ఎక్కడ [illegible] ఇదే [illegible] ఖాయమైనట్లేనని రాజకీయ వర్గాల ధ్వనిస్తున్నాయి. అయితే దీనికి ఒక షరామాత్రం వుంది. జనార్ధనరెడ్డిని మంత్రిగా తీసుకోవడానికి ముఖ్యమంత్రి అంజయ్య మెత్తబడ్డారు; ఇక వర్మిదాని ఇందిరాగాంధీ అనుమతి కావాలి; ఆమె ఆక్షేపణ లేకుంటే, జనార్ధనరెడ్డి మంత్రి అయిపోయినట్లే పరిగణించచ్చు.

రెండవజట్టులోనే జనార్ధనరెడ్డి వుండవచ్చునని వూహ. అజట్టు ప్రమాణ స్వీకారం ఎప్పుడు అంటే 23 న కాని, 28న కాని వుండవచ్చునని వదంతి. ముఖ్యమంత్రి అంజయ్యగారు రాయలసీమ పర్యటనలో వున్నారు. ఆయన అనంతపురం నుండి బెంగుళూరు చేరి, అక్కడనుండి నేరుగా ఢిల్లీకి పోయి, రెండవజాబితాను ఓ. కే. చేయించుకొని వచ్చి ప్రమాణస్వీకారం జరిపిస్తారని వినబడుతున్నది. ప్రమాణస్వీకారం 30 తేదిలోగా జరిగితీరుతుందని అంజయ్యగారే చెప్తున్నారుగదా!

జనార్ధనరెడ్డి మళ్ళీ మంత్రి కాగలిగడమనేది ఆతనికి, అతని కార్యసాధకశక్తికి ఘనవిజయం; ముఖ్యమంత్రి అంజయ్యకు ఘోరపరాజయం అని చెప్పాలి. వీరాధారంగా ఈ విధంగా అనుకోవడంలేదు; కావలసినంత ఆధారం వుంది. చెన్నారెడ్డి

మా రాజకీయ పరిశీలకుడు

మంత్రివర్గంలో జనార్ధనరెడ్డి అతిప్రదాను

—కొరవ 7వ పేజీలో

## సింహపురిలో మురళీరవం

అనుకున్న ప్రకారం
అన్నీ జరిగివుంటే
సింహపురిలో మురళీరవం
విన్పించి వుండేది!

అట్లా జరగలేదు—
20 తేది ఉదయం
హోటల్ సింహపురిలో
మురళీకృష్ణ రెస్టారెంట్
ప్రారంభం ఆగిపోయింది.

ప్రజలు, పోషకులు
మా ఖాతాదారులు
గమనించ మనవి.

మురళీకృష్ణ
(గ్రూప్ ఆఫ్ హోటల్స్)
మద్రాసు బస్టాండు - నెల్లూరు



# గాంధీ జీవితంపై విదేశీ నిర్మాత చిత్రం- స్వదేశీ భక్తుల వ్యతిరేకోద్యమం!

అజ్ఞానం అనంతంగా పెరిగిపోయిన దేశంలో యిట్లాకాక మరోవిధంగా ఎట్లా జరుగుతుంది? 'గాంధీ' చిత్రాన్ని విదేశీయుడి చేతి నుంచి ఊడబెరుక్కోవాలని కొందరూ, అసలా ప్రాజెక్టునే రద్దుచేయాలని కొందరూ సాగిస్తున్న ప్రచారం చూస్తూవుంటే, ఈ దేశంలో ఆ స్థాయి చిత్రం నిర్మించబడే 'రాత' లేదేమో నని పిస్తుంది.

సినిమా తీయడం అన్యాయం అని వాపోయాడు కాంతిలాల్ త్రివేది.

అయితే అటెన్‌బరో చిత్రనిర్మాణాన్ని మొరార్జీదేశాయ్ సమర్థించాడు. గాంధీజీ భావాల ప్రచారానికి యింతకంటే సమర్థవంతమైన మార్గం మరొకటి లేదని శ్రీ దేశాయ్ అభిప్రాయం. కానీ యిది 'వ్యాపార చిత్రం. దీనిమీద ఎట్లా రబ్బు

-కొరవ 11 వ పేజీలో

### సినిమా ★ 'పాదుషా'

నిన్నగాక మొన్న హైదరాబాదు విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధీ, గాంధీ చిత్రానికి ప్రభుత్వ్వ్యం ధనసహాయాన్ని తూర్పారపడుతూ వస్తున్న విమర్శలు అర్థరహితమైనవనిచెప్పి అటెన్‌బరో పథకాన్ని సమర్థించారు. అందుకామె తన కారణాలు తానుచెప్పారు. ఇది జరిగిన రెండుమూడురోజుల్లోనే 'గాంధీ ప్రతిఘటనోద్యమం' ఆరస్థానికి చేరింది. ఘెరావ్ చేస్తామని కొందరు, నిరాహారదీక్షసాగిస్తామని మరికొందరు, షూటింగు జరగనీయమని మరికొందరూ- ఇట్లా మొదలైంది- 'గాంధీ' వ్యతిరేకోద్యమం!

ఇటువంటి ధోరణిలో ఆలోచిస్తున్న వారందరూ కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేశారు- 'గాంధీ' వ్యతిరేక ఉద్యమ నిర్వాహక సంఘం! దీనికి ప్రముఖ సర్వోదయ కార్యకర్త, గాంధేయవాది శ్రీ హెచ్. బి. గడోదియా కన్వీనర్ 'నిరాడంబరంగా, చాలాసాదాగా బతికిన గాంధీమీద తీసే సినిమాకి ఇరవైకోట్లు ఖర్చుపెట్టడమంటే ఆయన్ని, ఆయన సిద్ధాంతాలనీ నిజంగా హత్యచేయడమే' అన్నాడాయన.


ప్రముఖ గాంధేయవాది డాక్టర్ ఉషా మెహతా "ఇప్పుడు యిరవైకోట్లుపెట్టి సినిమా తీయడమెందుకు, గాంధీ మీద అయిదురన్నరగంటల నడిచే డాక్యుమెంటరీ సిద్ధంగావున్నప్పుడు!" అంటుంది. జాతీయగాంధీ స్మారకసంస్థ, ఫిలింస్ డివిజన్‌వారు కలిసి, విఠల్‌భాయ్ ఝవేరీ దర్శకత్వంలో నిర్మించిన గాంధీజీమీద డాక్యుమెంటరీనిగురించి ఆమె మాట్లాడింది. "గాంధీజీ స్మృతులు మాకు అత్యంత పవిత్రమైనవి, ఆయనమీద వ్యాపారసరళి చిత్రం తీయడానికి మేము యెవ్వరూ ఒప్పుకోం. ఏసుక్రీస్తుని తెరమీద చూపించడాన్ని క్రైస్తవులలో అధికసంఖ్యాకులు వ్యతిరేకించడంలేదా, అట్లాగే యిదికూడా" అంది డాక్టర్ మెహతా.


మేమడిగితే నిధులు లేవు ఇవ్వలేకున్నది అన్న ప్రభుత్వం అటెన్‌బరోకి అయిదు కోట్లు యెట్లాయిస్తున్నది చెప్పాల్సి యున్నది; యిది ఎవరి జేబుల్లోని డబ్బు? గాంధీ చిత్రనిర్మాణం వల్ల మాకు వ్యతిరేకత లేదుకానీ, ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ 'పాక్షిక' పద్ధతి మాకు విచారం మాకు బాధ కలిగిస్తున్నది- అన్నారు 204 మంది సభ్యులు గల 'ఉత్తమ చలనచిత్ర వేదిక' (ఫోరమ్ ఫర్ బెటర్ సినిమా) కార్యనిర్వాహకుడు సయ్యద్ మీర్జా.

ఉద్ధకాహారి అయిన గాంధీజీమీద పచ్చి మాంసాహారి అయిన ఆంగ్లేయుడు

### హిందీలో బాపు చిత్రం

తెలుగులో 'మనవూరి పాండవులు'గా విజయవంతమైన చిత్రం ఇప్పుడు బాపు దర్శకత్వంలో 'హమ్ పాంచ్'గా నిర్మించబడి, విడుదలకి సిద్ధంగా వుంది. సురేందర్ మోహరా నిర్మాత. కృష్ణంరాజు ధరించిన అభినవకృష్ణ పాత్రని సంజీవ్ కుమార్ ధరించారు.

నునుపైన తెల్లని ప్రత్తి పలికిన పలుకులు విన్నారు కదూ!
మీ చేలలో కూడా నవ్వులు పంచే ప్రత్తి పండాలంటే,
తప్పనిసరిగా **గ్రోమోర్ 14-35-14** ఎరువునే వాడండి.
అది మీకు సాటిలేని దిగుబడులు యిస్తుంది.

ప్రత్తి, మిరప, వేరుశనగ, పప్పుదినుసు పైర్లకు అత్యవసరమైన పోషక పదార్థాలు అనువైన పాళ్ళలోగల అత్యుత్తమమైన ఎరువు గ్రోమోర్ 14-35-14.

* **గ్రోమోర్ 14-35-14** లో అత్యధిక పాళ్ళలో వున్న నాణ్యమైన ఫాస్ఫేటు ప్రత్తి, మిరప పైర్లకు తొలిదశలో అవసరమైన అదిబలాన్ని చేకూర్చి, చీడపీడల తాకిడికి తట్టుకొనే శక్తిని యిస్తుంది.
* **గ్రోమోర్ 14-35-14** లో ఫాస్ఫేటు, నత్రజని కంటే 2½ రెట్లు అధికంగా వున్నందువల్ల, ఫాస్ఫేటు అవసరం ఎక్కువగా వున్న వేరుశనగ, ఇతర పప్పుజాతి పైర్లకు అనువైనది. అంతేకాక, ఫాస్ఫేటు లోపంవున్న భూములకు కూడా శ్రేష్ఠమైనది.
* **గ్రోమోర్ 14-35-14** లో గల ఫాస్ఫేటు నీటిలో కరిగే రూపంలో వున్నందువల్ల పైరు దానిని సులభంగా గ్రహిస్తుంది.
* **గ్రోమోర్ 14-35-14** లోని నత్రజని పైర్లకు పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, వృథా కాదు.






**అనువైనది, అత్యుత్తమమైనది — గ్రోమోర్ 14-35-14**

coromandel grumor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాదు-500 003.

FDS CFL 807

# ★ ఆహ్వానము ★




వాహనాలు, వ్యవసాయ యాంత్రిక రంగంలో వినూత్న విప్లవం సృష్టించిన

## యం. జి. బ్రదర్స్

టాఫే-మేసీ ఫర్గూసన్ ట్రాక్టర్స్ మెయిన్ డీలర్లు

నెల్లూరు దర్గామిట్టలో నూతన నిర్మిత షోరూం వర్క్‌షాపు మరియు సర్వీస్ స్టేషన్

**23-11-80 తేది ఆదివారం ఉదయం 10-30 గంటలకు**



శ్రీ ఎ. శివశైలం

శ్రీ ఎ. శివశైలం,
ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు.
M/s ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లి., మద్రాసు.
ప్రారంభించెదరు.

శ్రీ యడ్లపాటి వెంకటరావు
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు
అధ్యక్షత వహించెదరు.



శ్రీ యడ్లపాటి వెంకటరావు


కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి
శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య,
ముఖ్య అతిథిగా పాల్గొందురు.

శ్రీ ఆర్. ఎల్. సైగల్,
ట్రాక్టర్స్ & ఫారం ఎక్విప్‌మెంట్ లి. మద్రాసు,
డిస్ట్రిబ్యూషన్ ఆపరేషన్స్ మేనేజర్
యం. ఎఫ్. 1035 డీలక్స్ ట్రాక్టర్లు విడుదల చేసెదరు.



శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య

మా శ్రేయోభిలాషులు, వ్యవసాయదారులకు
ఇదే మా ఆహ్వానము



శ్రీ యం. రామన్న
సీనియర్ పార్టనర్,
యం. జి. బ్రదర్స్

Edited Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A P)